జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శనివారం | 2 | మే | 2026 ◆ పేజీలు : 7



## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హోంగార్డ్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూల మాల లు, శాలువ ల తో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుత మైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు.విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం

మిగతా 2 లో...





# రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

## జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

- మొక్కజొన్న కొనుగోలు వేగవంతం చేయాలి
- మద్దతు ధరతో 2–3 రోజుల్లో కొనుగోలు పూర్తి
- మద్దులపల్లి, నాగుల వంచ, మధిర మార్కెట్ యార్డులలో కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** స్థానిక మొక్కజొన్న కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ రైతులకు భరోసా కల్పించారు.జిల్లా కలెక్టర దివాకర టీఎస్ పాలేరు నియోజక వర్గం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మధిర నియోజకవర్గం లోని చింతకాని మండలం నాగులవంచ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని, అలాగే మధిర వ్యవసాయ మార్కెట్ యార్డు లోని కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ

మిగతా 2 లో...

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మొక్కజొన్న పంటకు మంటలు

- ట్రాక్టర్ తో మంటలు చల్లర్పే క్రమంలో డిజిల్ అయ్యిపోయి ట్రాక్టర్ కాలిపోయిన ఘటన



**చింతకాని మే01 ప్రజాజ్యోతి ప్రతినిధి :** చింతకాని గ్రామంలోని విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి మొక్కజొన్న పంటచేలకు అంటుకోవడంతో ఈదురు గాలులకు మంటలు చెలరేగి బీభత్సం సృష్టించడం వలన తోటి రైతుల మొక్కజొన్న కంకు కాలిపోతున్న సమయంలో

మిగతా 2 లో...

## కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ

- నైపుణ్యాభివృద్ధితోనే ఉపాధి అవకాశాలు
- టామ్‌కామ్, ఏటీసీ సేవలను వినియోగించాలి
- కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించిన మే డే వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన మే డే వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు భావజాలానికి నిలయంగా ఉండి అనేక మంది నాయకులను అందించిందని తెలిపారు. తమ హక్కుల కోసం పోరాడటం కమ్యూనిస్టు భావజాలం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. కార్మిక రంగంలో మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉన్నప్పటికీ, కార్మిక సంఘాలలో వారు చురుకుగా పాల్గొనడం పెరగాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి ఒక్కరికీ కార్మిక చట్టాల ప్రకారం హక్కులు ఉంటాయని చెప్పారు. స్వాతంత్ర్యం తర్వాత గత 80 ఏళ్లలో కార్మికుల జీవన ప్రమాణాల్లో గణనీయమైన మార్పులు వచ్చాయని,

మిగతా 2 లో...

## కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలి

(మొదటి పేజీ తరువాయి...)

పేదరికాన్ని తగ్గించడంలో విద్య కీలక పాత్ర పోషించిందన్నారు. కుల, మత, ఆర్థిక భేదాలు లేకుండా అనేక మంది విద్య ద్వారా ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు.ప్రస్తుతం కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయని, ఇతర దేశాలతో పోలిస్తే మన దేశంలో కార్మికులకు మెరుగైన సదుపాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఎనిమిది గంటల పని విధానం కచ్చితంగా అమలు కావాలని, పని సమయం తర్వాత ఉద్యోగులను ఇబ్బంది పెట్టకూడదని, ఎవరి శ్రమనూ దోపిడీ చేయరాదని అన్నారు.ఇటీవలి కాలంలో మానవ శ్రమ విలువ తగ్గుతున్నదని, ఈ పరిస్థితి మారాలని సూచించారు. మనిషిని మనిషిగా గౌరవించినప్పుడు ప్రత్యేక కార్మిక చట్టాల అవసరం తగ్గుతుందని, "పని దైవం" అనే భావనను ప్రతి ఒక్కరూ ఆచరించాలని చెప్పారు.కార్మిక సంక్షేమ పథకాలు కచ్చితంగా అమలు కావాలని,అనర్హులకు లబ్ధి అందకుండా చూడాలని, ప్రజల సొమ్మును సమర్థవంతంగా వినియోగించాలని అధికారులకు సూచించారు.విదేశీ ఉపాధి కోసం టామ్‌కామ్ ద్వారా భాషా శిక్షణ, స్థానిక నిబంధనలు, అవసరమైన నైపుణ్యాలు అందించి, కార్మికులకు రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లా నిరుద్యోగ యువత జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రస్తుతం నైపుణ్యాలు ఉన్నవారికి ఎక్కువ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, ఆధునిక అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించేందుకు ఏటీసీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్మిక కుటుంబాల్లో నిరుద్యోగులు టామ్‌కామ్, ఏటీసీ, డీఈఈటీ సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.గత ఏడాదిలో కార్మిక శాఖ పలు కార్యక్రమాల ద్వారా 7,498 మంది కార్మికులకు రూ.35 కోట్లు 38 లక్షల విలువైన సహాయం అందించిందని వెల్లడించారు.అనంతరం 2025-26 సంవత్సరానికి సంబంధించిన కార్మిక శాఖ విజయాల పుస్తకాన్ని అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉప కార్మిక శాఖ కమీషనర్ కె. విజయభాస్కర రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారి యన్. మాధవి, సంబంధిత అధికారులు, వివిధ శాఖల అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు,విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మొక్క జొన్న పంటకు మంటలు

(మొదటి పేజీ తరువాయి...)

చింతకాని గ్రామానికి చెందిన రైతు దేశ బోయిన వెంకటేశ్వర్లు తండ్రి పేరు (పుల్లయ్య) ఇతను చెల్లించి అతనికి ఉన్నటువంటి ట్రాక్టర్ సహాయంతో మిగతా పంటచేలకు కూడా ఈ మంటలు వెళ్లకుండా ఆపే ప్రయత్నం చేయగా అతను నడుపుతున్నటువంటి ట్రాక్టర్ అకస్మాత్తుగా డీజిల్ అయిపోవడంతో ఒక్కసారిగా ఆగిపోగా అంతలోనే మంటలు క్షణాల వ్యవధిలో ట్రాక్టర్ ను చుట్టుముట్టడంతో అతను హుటా హుటీగా తను ప్రాణాలను కాపాడుకోవడం కోసం ట్రాక్టర్ను వదిలి వెళ్ళగా ట్రాక్టర్ పూర్తిగా అగ్నికి ఆహుతి కావడం జరిగినది దయచేసి ప్రభుత్వం వారు జరిగిన చర్యను గమనించి పంట నష్టం జరిగిన రైతులకు ట్రాక్టర్ నష్టపోయిన రైతుకు సహాయ చర్యలను చేపట్టవలసినదిగా రైతుల తరఫున ప్రభుత్వం వారికి విజ్ఞప్తి చేయడం జరుగుతున్నది.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హోంగార్డ్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్

(మొదటి పేజీ తరువాయి...)

ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన వారు ఆర్ . నాగేశ్వర్ రావు, ఎస్సై (వి ఆర్ ) ఖమ్మం. టి.వెంకటేశ్వర్ రావు, SI, ట్రాఫిక్, ఖమ్మం. డి. వేణుగోపాల్ రెడ్డి, ఆర్ఎస్ఐ, ఖమ్మం. ఎన్ .శ్రీనివాసరావు, ఏఎస్ఐ, ఉమెన్ పీ ఎస్ . ఆర్ .వి .వి .బ్రహ్మచారి, ఏఎస్ఐ, కల్లూరు పి .ఎస్ . ఎం . సత్యనారాయణ, ఏఎస్ఐ వి .ఎం . బంజర్. MwD. యాసిన్ మియా, హెచ్ సి , ఖానాపురం హవేలి.ఎస్.లోకమ్మ (హోంగార్డ్) మహబూబ్ సుభానీ (హోంగార్డ్) డి.వీరస్వామి (హోంగార్డ్) ఎం. బాబు (హోంగార్డ్) కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ లు కామరాజు,సురేష్, అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, హోంగార్డ్ కంపెనీ కామాండర్ ఈ వెంకటేశ్వర్లు, డి రమేష్ ,డి రవి , సిహెచ్ నాగరాజు,హోంగార్డ్ ఆఫీస్ నాగరాజు తదితర హోంగార్డ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు

**చింతకాని మే01 ప్రజాజ్యోతి ప్రతినిధి:** వందనం గ్రామ సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు సోదరుడు ఆవుల శ్రీను-రమాదేవి ల కుమారుడు నవీన్-స్ఫూర్తి వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు.నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో వందనం సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు మరియు గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొనడం జరిగింది



# రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

(మొదటి పేజీ తరువాయి...)

ప్రస్తుతం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల వరకు మొక్కజొన్న రావడం జరుగుతుందని తెలిపారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో ప్రైవేట్ మార్కెట్‌లో ధరలు పడిపోవడంతో రైతులు పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలకు వస్తున్నారని, దీంతో ఒక్కసారిగా కొనుగోలు కేంద్రాలపై ఒత్తిడి పెరిగిందన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు తక్షణం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రవాణా,హమాలీ సంబంధిత సమస్యలు ఎలాంటి పరిస్థితుల్లోనూ తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు.మార్కెట్ యార్డుల్లోకి వచ్చే నాణ్యమైన మొక్కజొన్నను మద్దతు ధరతో 2–3 రోజుల్లో కొనుగోలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.వాతావరణంలో మార్పుల కారణంగా అకాల వర్షపాతం వలన మొక్కజొన్న ఆలస్యం చేయకుండా ఎప్పటికప్పుడు తూకం చేసి సురక్షితంగా నిల్వ చేయాలని తెలిపారు.

పంట దిగుబడి అధికంగా ఉన్న ఈ సమయంలో రైతులకు అన్ని విధాలుగా అధికారులు సహకరించాలని కలెక్టర్ సూచించారు.మొక్కజొన్న నిల్వపై అన్ని మార్కెట్ యార్డుల్లో సమాంతరంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. అకాల వర్షాలకు ముందస్తు చర్యల్లో భాగంగా గన్నీ బ్యాగులు, టార్పాలిన్ కవర్ లు అందుబాటులో ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి అలీమ్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ సెక్రటరీ పీ.వీ రాంజనేయులు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి,ఎదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పి.అనిత, మధిర మార్కెట్ కమిటి చైర్మేన్ బండారు నరసింహారావు, ఆర్డీఓ శ్రీనివాస్,మధిర తహసీల్దారు రాంబాబు, ఖమ్మం రూరల్ తహసిల్దార్ వినయేందర్ రెడ్డి, చింతకాని తహసీల్దారు పి.బాబ్జీ ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలతో మధిర మార్కెట్ యార్డ్ వద్ద మొక్కజొన్నల కొనుగోళ్ళను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**మధిర ప్రజా జ్యోతి** మొక్కజొన్నలు, ధాన్యం కొనుగోళ్ళు వాటి ట్రాన్స్పోర్ట్ మరియు గోడౌన్ లలో దిగుమతులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో జరుగుతున్న ఇబ్బందులను గుర్తించి స్థానిక శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు కి తెలియజేసిన మదిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు ఇట్టి విషయమై వెంటనే స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మొక్కజొన్న కొనుగోళ్ళు మరియు ట్రాన్స్పోర్ట్,గోడౌన్ నిల్వలకు సంబంధించిన విషయం లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ను స్వయంగా వెళ్లి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి వీలైనంత త్వరగా మొక్కజొన్నలు, ధాన్యం కాటాలు మరియు గోడౌన్లకు తరలించే భాద్యత తీసుకోవాలని నూతన కలెక్టర్ శ్రీ టి ఎస్ దివాకర కు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు భట్టి గారి ఆదేశాల మేరకు శుక్రవారం మధ్యాహ్నం మదిర మార్కెట్ ను సందర్శించిన జిల్లా నూతన కలెక్టర్. మదిర మార్కెట్ యార్డు లో గల ఓపెన్ గోడౌన్ లు మరియు ఎర్రుపాలెం మండలం లో గల మార్కెట్ యార్డు గోడౌన్లలో మొక్కజొన్న నిల్వలకు అనుకూలంగా ఉన్నాయా అని అడుగగా అనుకూలంగా ఉన్నాయని ట్రాక్టర్ల ద్వారా ట్రాన్స్పోర్టింగ్ చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని చైర్మన్ బండారు నరసింహారావు కోరినారు ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ . దీనికి సంబంధించిన మార్గదర్శకాలను శుక్రవారం సాయంత్రం కల్లా తయారు చేసి రెండు రోజుల్లో మొక్కజొన్నలను గోడౌన్ లకు తరలించే చర్యలు చేపడతామని హామీ ఇచ్చిన జిల్లా కలెక్టర్ దివాకర వీరి వెంట డిఎమ్ఓ ఎండి ఆలీమ్, తాహసిల్దార్ ఆర్ రాంబాబు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి గారి కి జిల్లా కలెక్టర్ కి మదిర నియోజకవర్గ రైతు సోదరులు పక్షాన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు.

## స్మశాన వాటిక నీటి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం

- స్మశాన వాటిక షెడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం
- మోటమర్రి గ్రామ సర్పంచ్ మర్రి సురేష్, ఉపసర్పంచ్ కిరణ్ కుమార్ ,పాలకవర్గ సభ్యులు



**బోనకల్, మే 1 (ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని మోటమర్రి గ్రామంలో స్మశాన వాటిక నీటి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం దొరికింది. ఎన్నో సంవత్సరాలుగా సర్పంచులు మారినా, స్మశాన వాటిక అభివృద్ధి పట్ల ఎవరూ ముందుకు రాలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్మశాన వాటికలో కనీస సదుపాయాలైన షెడ్డు, చేతి పంపు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోయింది. అయితే తాజాగా బాధ్యతలు చేపట్టిన గ్రామ సర్పంచ్ మర్రి సురేష్, ఉప సర్పంచ్ కిరణ్ కుమార్ , పాలకవర్గ సభ్యులు ముందడుగు వేసి స్మశాన వాటికలో చేతి పంపును ఏర్పాటు చేశారు. ఈ చేతి పంపును శుక్రవారం సర్పంచ్, ఉప సర్పంచ్ , పాలకవర్గ సభ్యులు ప్రారంభించారు. దీంతో ఎన్నో ఏళ్లుగా గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్న అవసరం నెరవేరిందని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో స్మశాన వాటికను మరింత అభివృద్ధి చేసి, షెడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని సర్పంచ్ పాలకవర్గం తెలిపారు.

## సత్య సాయి సేవలు ఆదర్శనీయం డి.యం గురిజాల



**సత్తుపల్లి మే01(ప్రజా జ్యోతి )** శ్రీ సత్య సాయి బాబా సేవలు సమాజానికే ఆదర్శనీయమని సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం బస్టాండ్ లోని ప్రయాణికులకు ఎండ వేడిని దృష్ట్యా సేవా సంస్థ బాధ్యులు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని డిపో మేనేజర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ వేడిమి దృష్ట్యా వడదెబ్బ తగలకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఎండాకాలం మొత్తం ఈ విధంగా ప్రయాణికులకు అందించడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ విధంగా ప్రజలకు సేవ చేయటం పట్ల ఆ భగవంతుని ఆశీస్సులు వారిపై మెండుగా ఉండి ఇంకా మరెన్నో సేవలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సేవాదళ్ ఇన్చార్జి ప్రతాప్ , రత్తయ్య ,యూత్ ఇన్చార్జి సావిత్రి ,కమల,చెన్నమ్మ, శ్రీ లక్ష్మీ,బాలవికాస్ విద్యార్థులు పాల్గొన్నారు. సత్యసాయి సంస్థల ఖమ్మం జిల్లా విద్యావిభాగ సమన్వయకర్త తనూజ, ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్,వి బి ఓ కిన్నెర ఆనంద రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు

- ప్రపంచ కార్మిక సోదరలకు అందరికీ మే డే శుభాకాంక్షలు






**కల్లూరు, మే 01: ప్రజా జ్యోతి** అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్లూరు మండలంలో కార్మిక సోదరులకు, కార్మిక నేతలు శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా జెండా ఆవిష్కరణ చేసి అనంతరం స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ పారిశ్రామిక విప్లవం తర్వాత ఫ్యాక్టరీలు పెరగడంతో కార్మికులపై పనిభారం తక్కువ వేతనాలు, ఎక్కువ పని గంటలు, విశ్రాంతి లేకుండా పని చేయించడం వంటి సమస్యలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. దీంతో తమ హక్కుల కోసం కార్మికులు ఉద్యమబాట పట్టారని తెలిపారు. 1886 మే 1న లక్షలాది మంది కార్మికులు సమ్మెతో రోజుకు 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల వ్యక్తిగత జీవితం అనే నినాదంతో పోరాటం చేశారని వివరించారు. ఈ ఉద్యమం ప్రపంచ కార్మిక చరిత్రలోనే ఒక ముఖ్యమైన మలుపుగా నిలిచిందన్నారు. తనంతరం అనేక దేశాలు కార్మిక హక్కులను చట్టబద్ధం చేశాయని, కనీస వేతనం, పని గంటల పరిమితి, సెలవులు, మహిళా మరియు బాల కార్మికుల రక్షణ వంటి అనేక చట్టాలు అమలులోకి వచ్చాయని గుర్తు చేశారు. భారతదేశంలో మే డే ప్రాధాన్యత కార్మికుల ఐక్యతకు ప్రతీక శ్రమకు గౌరవం తెలిపే రోజు కార్మిక హక్కులపై అవగాహన కలిగించే సందర్భం సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్రను గుర్తుచేసే దినం కార్యక్రమంలో కార్మికుల శ్రమే దేశ సంపద, శ్రమకు గౌరవం కార్మికులకు భద్రత, కార్మికుల ఐక్యతే విజయానికి మార్గం వంటి నినాదాలు మారుమోగాయి. ఈ జెండా ఆవిష్కరణలో కార్మిక సంఘాల నాయకులు, కార్మిక సోదరులు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన తిర్లాపురం గ్రామ సర్పంచ్



**చింతకాని మే 01ప్రజాజ్యోతి ప్రతి నిధి :**మండలంలోని తిర్లాపురం గ్రామంలోని వేముల మాధవరావు నాగమణి దంపతులు కుమారుడు ముక్తి ముఖేష్, సుష్మ వివాహం అంగరంవైభవంగా ఖమ్మంలోని కందగట్ల ఏసీ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ వివాహానికి గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు హాజరై నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

## ఘనంగా మే డే వేడుకలు

- సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు





**కల్లూరు మే 01 : ప్రజా జ్యోతి** కల్లూరు మండలంలో సిపిఎం పార్టీ, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, మహిళా సంఘం ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముచ్చవరం గ్రామంలో సర్పంచ్ శీలం కోటేశ్వరి సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వైకుంఠ శ్రీనివాసరావు పాల్గొన్నారు. కల్లూరు మండల కేంద్రంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు జెండా ఆవిష్కరణ జరిగింది. అదేవిధంగా మండలంలోని మచ్చవరం, యజ్ఞనారాయణపురం, లింగాల, చెన్నూరు, చంద్రుపట్ల, ఎర్రబోయినపల్లి, పెద్ద కోరుకొండి, లక్ష్మీపురం, తాళ్లూ రు, వెంకటాపురం గ్రామాల్లో సిపిఎం పార్టీ, సిఐటియు ఆధ్వర్యంలో మేడే జెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణకు, 8 గంటల పని దినం కోసం జరిగిన చికాగో పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం మండల కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావు, మండల కమిటీ సభ్యులు ముదిగొండ అంజయ్య, బట్టు నరసింహారావు, తన్నీరు కృష్ణవేణి, రామనాథం, మనమంటి వెంకటి, సామినేని హనుమంతరావు, రేసు నాగేశ్వరరావు, సామినేని వీరభద్రం, రాజులపాటి రాజారాములు, దిరిశాల శ్రీను, గంపల శ్రీనివాసరావు, ఎస్.కె హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## పంట అవశేషాలు కాల్చవద్దు

- చింతకాని వ్యవసాయశాఖ అధికారి : మానస



**చింతకాని మే 01ప్రజాజ్యోతి ప్రతినిధి:**రైతులు మొక్కజొన్న వరి పంట కోసిన తరువాత పంట అవశేషాలు కలుస్తారు, పంట అవశేషాలకు నుప్పు పెట్టినప్పుడు 1సెమీ లోతు వరకు వున్నా వుస్టోగ్రత కంటే 8 డిగ్రీలు ఎక్కువ ఉస్టనోగ్రత పెరిగి భూమిలో వున్న మనకు ఉపయోగం పడే బ్యాక్తిరియా, సిలింద్రాలు అన్ని చనిపోతాయి, మరియు సేద్రియ కార్బన్ తగ్గిపోతుంది మరియు వాయూ కాలుషం కార్బన్ మోనాక్షిడ్ మరియు సల్ఫేర్ డయాక్షిడ్ పెరిగి ఊపిరితీత్తుల కాన్సర్ వచ్చే అవకాశం వుంది చిన్న పిల్లలకు అస్తమా వచ్చే అవకాశం వుంది ,భూమి సారం కోల్పోతుంది. ఒక ఎకరంలో పంట అవుశేషాలు కాల్చటం వలన 5.5కెజిల నత్రజని, 2కెజిల భాస్వరం, 2.5కెజిల పోటాష్,1కెజి సేద్రియ కార్బన్ నష్టపోతాము రైతులు పంట అవశేషాలు భూమిలోనే కలయ దున్నటం వలన లాభాలు భూమి సారం పెరుగుతుంది, సేంద్రియ కర్బణం పెరుగుతుంది,మనకు యుపయోగ పడే భీమిలో బాక్టీరియా, సిలింద్రాలు పెరుగుతాయి, పంట కాలం పూర్తి అయినా తరువాత ప్లఫ్ లేదా రోటవీడర్ తో కలియ దున్నాలి మే నెలలు వచ్చే అకాల వర్షాలకు మట్టి కింద పడిన పంట అవశేషాలు కుళ్ళి సేంద్రియ కార్భాణం గా మారుతుంది, ఎరువుల వినియోగం తగ్గుతుంది, యూరియా వాడకం బాగా తగ్గుతుంది. చీడపపీడలు తగ్గుతాయి. పెట్టుబడి గణనియ్యంగా తగ్గుతుంది మంచి దిగుబడులు వస్తాయి. పండిన పంట కూడా మంచి నాణ్యత ఉంటుంది మరియు రైతులు ఎవరు అయినా పంట అవశేషాలు తగల బెడితే పర్యావరణ చటం కింద వారిమీద చట్ట పరంగా కూడా చర్యలు తీసుకోవటం గ్రామాలలో సర్పంచ్ లు ముందుకు వచ్చి గ్రామాలలో టమాకా వేసి పంట బాశేషాలు తగల బెడితే గ్రామ పంచాయతీ నుండి వారికీ ఫైన్ వారిమీద పోలీస్ లకు పిర్యాదు చేయటం జరుగుతుంది అని ప్రజా ప్రతినిధులు వారి గ్రామాల వాతావరణం కాలుషం వారే కాపాడుకోవటానికి సహకరించాలని వ్యవసాయం శాఖ నుండి కోరుచున్నాము. రైతులు ఎవ్వరు పంట అవుశేషాలు తగాలబెట్టవద్దు.ఈ రోజు నర్సింహాపురం, బస్వాపురం గ్రామాల్లో లో గుర్తు తెలియని వ్యక్తులు పంట అవశేషాలు కాల బెట్టటం వలన పక్కన వున్న చాలా పంట పొలాలకు అంటుకోవటం జరిగింది.పక్కన వున్న మొక్కజొన్న కు వారికీ నష్టం జరిగేది అగ్ని మాపక అధికారులు వచ్చి మంటలను అదుపులో తీసుకరావటం జరిగింది. ఇలా ఎవరు అయినా పంటలకు నిప్పు పెడితే వారి మీద చట్ట పరమయినా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎవ్వరు రైతులు పంట అవశేషాలు కాల్చవద్దు అని తెలియజేసారు.

## ప్రజా సేవకుడు పసుమర్తి చంద్రావు ఘనంగా జన్మదిన వేడుకలు

- మున్సిపల్ కార్మికులకు బిర్యానీ పంపిణీ చేసిన నిర్వాహకులు







**కల్లూరు, మే 01: ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహా సభ అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రావు జన్మదిన వేడుకలను కల్లూరు మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అభిమానులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేశారు. చైర్మన్ సహా ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితమైన నాయకుడిగా ముద్ర గడిచిన పసుమర్తి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం ప్రజల కోసం పనిచేసే పసుమర్తి సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మరియు పసుమర్తి జన్మదినం శుభాకాంక్షలు తెలుపుతూ నిర్వాహకులు మున్సిపాలిటీ కార్మికులకు బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ప్రజానీకానికి అంకితమై నాయకుని సేవాస్ఫూర్తితోనే కార్మికులకు అన్నదానం చేసామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోటేశ్వరి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు గుండ్ల పుల్లారావు, ఉబ్బన రాంబాబు, ఖమ్మంపాటి రాధా వీరస్వామి, దాసరి సుధారాణి, కల్లూరు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు షేక్ ఉస్మాన్ కాంగ్రెస్ నాయకులు కె.బాల నాగేశ్వరరావు, కె. గురవయ్య, కె. జయరాజు, జి. రవీంద్ర, డి. శ్రీనివాసరావు, జె. నరసింహారావు, ఎ. కృష్ణ కిషోర్, పి. వెంకటేశ్వరరావు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్ల స్వామి కళ్యాణ మహోత్సవం సందర్బంగా మహా అన్నదాన కార్యక్రమం



**చింతకాని మే 01ప్రజాజ్యోతి ప్రతినిధి :**తుమ్మలమ్మ చెరువు వద్ద కొలువుదీరిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా కళ్యాణమునకు హాజరై. మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న. చింతకాని గ్రామం మాజీ సర్పంచ్ మరియు ఖమ్మం జిల్లా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్ దేవదాయ శాఖ అధ్యక్షులు తోటకూరి వెంకటేశ్వరరావు చెన్నె కేశవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఎండపల్లి శ్రీనివాసరావు కిసాన్ సేల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్రానపు రామయ్య పెద్ద గౌండ్ల వెంకటనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది

## ఘనంగా మేడే వేడుకలు



**నేలకొండపల్లి, మే 1 ప్రజా జ్యోతి :** మండలం లోని వివిధ గ్రామాలలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీలు, ఆయా ప్రజా సంఘాలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే జెండాలను ఎగురవేశారు. మండల కేంద్రంలో పలు యూనియన్ల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. బోదులబండ లో చింతలపాటి భాస్కర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పైనంపల్లి, రాజేశ్వరపురం, బోదులబండ, అనాసాగారం, చెరువుమాధారం తదితర గ్రామాలలో కార్యక్రమం ను నిర్వహించారు. నేలకొండపల్లి మండల కేంద్రం లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచ గ్రామంలో ఘనంగా 141వ ప్రపంచ కార్మిక దినోత్సవం



**చింతకాని మే 01ప్రజాజ్యోతి ప్రతినిధి :** మండలంలోని నాగులవంచ గ్రామంలో 141వ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఉత్సాహపూరిత వాతావరణంలో ఏడు ప్రధాన కూడళ్ల వద్ద ఎర్రజెండాలు ఎగరవేశారు సిపిఎం కార్యాలయం వద్ద మొదటి శాఖా కార్యదర్శి కందరబోయిన కొండలరావు జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో రెండో శాఖ కార్యదర్శి రౌతు అప్పారావు, సీనియర్ నాయకులు మునుకుంట్ల సుబ్బారావు మండల రైతు సంఘం నాయకుడు తోటకూరి వెంకట నరసయ్య డివిజన్ కమిటీ సభ్యుడు ఆలస్యం రవి గ్రామ నాయకులు బైరు రామయ్య, షేక్ చిన్న మీరా అంబటి మధు గంధం నాగార్జున గుమ్మడి నవీన్ లింగం సైదులు అబ్బురాం బైరు శ్రీరాములు మాగం కొండాలరావు మరియు సిఐటియు కార్యకర్తలు సిపిఎం కార్యకర్తలు అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ఇందిరమ్మ గృహప్రవేశం నిర్వహించిన సర్పంచ్ కల్తీ భద్రయ్య



**కారేపల్లి, మే1, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం కొమ్ముగూడెం గ్రామపంచాయతీలో ముత్యాల గూడెం లో రేసు సుజాత ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడంతో శుక్రవారం సర్పంచ్ కల్తీ భద్రయ్య చేతుల మీదుగా గృహప్రవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కల్తీ భద్రయ్య మాట్లాడుతూ వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ ఆశీస్సులతో గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనాయి, మంజూరైన ఇండ్లు నిర్మాణం పూర్తి చేయటం జరిగింది . అందులో భాగంగా ఈరోజు నూతన గృహప్రవేశాలు నిర్వహించాము. ఈ సందర్భంగా ఇందిరమ్మ గృహ లబ్ధిదారులందరూ ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పూనం రామ, గ్రామ పంచాయతీ సెక్రెటరీ లోకేశ్వరి, పూనం వెంకటేశ్వర్లు, మాజీ సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్, మాజీ ఉపసర్పంచ్ పూనం సూర్యనారాయణ, కడారి వెంకట్, సీటు మల్లేష్, వీసం అశోక్, పేనక నాగేష్, ముక్తి శీను, కల్తీ విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీకి తెలంగాణ ప్రజలు పట్టం కడతారు

- గౌరవరపు జగదీష్
- 2029లో కాబోయే తొలి మహిళ ముఖ్య మంత్రి కవితమ్మ



**వైరా మే 1 ప్రజా జ్యోతి** తెలంగాణ సమాజం కలవకుంట్ల కవితమ్మ పెట్టిన కొత్త పార్టీకి అధికారం ఇవ్వటానికి తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవరపు జగదీష్ అన్నారు. టిఆర్ఎస్ పార్టీ నామకరణం కవితమ్మ కోరుకున్నారు అదేవిధంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ పేరుని ఎన్నికల కమిషన్ గుర్తించడం భగవంతుడి సంకల్పంగా భావిస్తున్నామన్నారు శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జి గౌరవరపు జగదీష్ మీడియాతో మాట్లాడుతూ రాబోవు కాలంలో 2029లో కలవకుంట్ల కవితమ్మ తొలి మహిళ ముఖ్య మంత్రి కాబోతున్నారు అని అన్నారు గతంలో 10 ఏళ్లు పాలించిన కేసీఆర్ పాలన విఫలమైందని ప్రజలు విసుకు చెంది గత్యంతరం లేక కాంగ్రెస్ కి ఓటు వేసి గెలిపించారని అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజల పైన ఉక్కు పాదం మోపిందన్నారు హైడ్రా పేరుతో పేదల ఇల్లు కూల్చిందని ఖమ్మంలో ఎలుగుమట్లలో నిరుపేదల ఏళ్ళు నిర్ధాక్షణంగా కూల్చేసారని ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వస్తాయా కాంగ్రెస్ ని గద్దెదించడానికి ఎదురుచూస్తున్నారని తెలిపారు. కవితమ్మని ముఖ్యమంత్రిని చేయటం కోసం ప్రజలు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు ఎన్నికలు రావటమే తరువాయి టిఆర్ఎస్ అధికారం లోకి వస్తుంది తెలంగాణలో అమ్మ పాలన కొనసాగుతుందన్నారు. సుభిక్షమైన పరిపాలనతో అన్ని వర్గాల సంక్షేమంతో పాలన జరుగుతుందని, తెలంగాణ ప్రజలు కేవలం 2 ఏళ్లు భరిస్తే చాలు, ప్రజల కష్టాలు పోగొట్టటానికి కవితమ్మ వస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమకారులారా రండి, కదలిరండి టిఆర్ఎస్ ఉద్యమకారులకు పెద్దపీట వేస్తుంది. సకల జన ప్రజలారా కవితమ్మతో కదులుదాం.. పేదల బతుకుల్లో వెలుగులు నింపుకుందాం, వైరానియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక విజ్ఞప్తి రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే బాధ్యత కవితమ్మ తీసుకుంటారు ప్రజలు టిఆర్ఎస్ లో పెద్ద ఎత్తున చేరి పనిచేయాలని కోరుతున్నాం రాబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ రాష్ట్రవ్యాప్తంగా పోటీ చేస్తుంది. వైరా నియోజకవర్గంలో జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో పార్టీ పోటీ చేస్తుంది. పోటీ చేసే అభ్యర్థులకు నియోజకవర్గ ఇన్చార్జి బీఫాంలు అందజేస్తారు. యువతీ యువకులు మహిళలు కార్మికులు కర్షకులు పెద్ద ఎత్తున పార్టీలోకి రావాలని పిలుపునిస్తున్నాం. టిఆర్ఎస్ పార్టీలో పని చేసే నాయకులకు కార్యకర్తలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జగదీష్ అన్నారు. ఈ సమావేశంలో రామిశెట్టి ఉపేందర్ నాయుడు, కొమ్ము కొండలరావు, కన్నెగంటి రవికుమార్, సురేష్ చారి, సయ్యద్ అతావుల్లా, మధుబాబు, వెంకటేశ్వర్లు, రామారావు, నందిని, లక్ష్మి , పూర్ణ కంటి ఆదాము, ఎస్.కె సమీర్, లక్ష్మయ్య, హాజీనా బేగం, సేవ్ రవి, ఇండ్ల శ్రీను, పరస రామారావు, ఏదునూరు శ్రీనివాసరావు, వాగదాని రమేష్, గోపి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో పూరేటి రాజ్ కిరణ్, సామికల ఆదర్శంగా వివాహం

- రాజ్యాంగంపై... ప్రమాణం వినూత్నంగా వివాహం





**మణుగూరు మే01(ప్రజా జ్యోతి)** నేటి సమాజంలో ప్రతిదీ వినూత్నంగా ఆలోచించే రోజులలో,ఒక యువ జంట, ఇంజనీరింగ్ పూర్తి చేసిన యువతకి అద్దం పట్టేలా, వినూత్నంగా ఆలోచించి,అంబేద్కర్ పద్ధతిలో రాజ్యాంగంపై ప్రమాణం చేసి,అందరికీ ఆదర్శప్రాయంగా నిలబడ్డారు. మణుగూరు ప్రాంతానికి చెందిన పూరేటి యాకోబు,సువర్ణ విశ్రాంతి దంపతుల కుమారుడు రాజ్ కిరణ్, సామిక ఇంజనీరింగ్ పూర్తి చేసి శుక్రవారం సింగరేణి ఫంక్షన్ హాల్ లో సత్తుపల్లి ప్రాంతానికి చెందిన డాక్టర్ కొచ్చర్ల శ్రీనివాసరావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు లక్ష్మయ్య ఆధ్వర్యంలో రాజ్యాంగం ద్వారా వివాహం జరిపించారు. నూతన వధూవరులకు ముందుగా అంబేద్కర్, బుద్ధుని చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి సమక్షంలో దండలు, రింగులు మార్చుకొని అక్షింతలతో, రాజ్యాంగంపై ప్రమాణం చేసి, ప్రమాణ పత్రాలు చదివించి వినూత్నంగా వివాహం జరిపించారు. ఈ వివాహం చూసేందుకు చుట్టుపక్కల వారు, బంధువులు వందల సంఖ్యలో హాజరై,నూతన దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఉన్నత సమాజంలో ఈ విధంగా వివాహం జరగటం పట్ల ప్రతి ఒక్కరూ నూతన జంటను అభినందించారు. ఈ సందర్భంగా కొచ్చర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ వేలకు,వేలు ఖర్చుపెట్టి, సమయం వృధా చేసుకోకుండా,గంటల, గంటల తరబడి పెళ్లి చేసుకోవటం కంటే, నిర్ణీత సమయంలో ఆదర్శంగా ఇలా వివాహాలు జరిపించుకోవడం అభినందనీయమని, ఇప్పటికి ఎన్నో పెళ్లిళ్లు చేసినామని,అన్ని చోట్ల ఉచిత సర్వీస్ ఇస్తున్నామని, ఇలా చేయటం పట్ల మేము చదువుకున్న చదువుకు, అంబేద్కర్ ఆశయాలకు పాటిస్తున్నందుకు,ఎంతో ఆనందంగా ఉంది అని వ్యక్తం చేశారు. నూతన దంపతులను ప్రముఖులు ఆశీర్వదించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్



**కారేపల్లి, మే 1, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని అనంతరం తండా గ్రామానికి చెందిన ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్ బంధువు వాంకుడొత్ కిషన్ – కాంతి ల కుమార్తె వివాహము శుక్రవారం నిర్వహించారు. ఈ వివాహానికి వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ హాజరై నూతన వధూవరులు కావేరి, వికాస్ లను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో నాయకులు భూక్య రాంకిషోర్ నాయక్, సుడా మాజీ డైరెక్టర్ కృష్ణ, ఏన్కూరు మండల మాజీ అధ్యక్షుడు బాణోత్ సురేష్, యువకులు సతీష్, అనిల్, సాయి, స్థానిక నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా మేడే దినోత్సవ వేడుకలు



**కారేపల్లి, మే 1, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని పలు గ్రామాలలో శుక్రవారం మే డే సందర్భంగా ఎర్రజెండా రెపరెపలాడింది. మండల పరిధిలోని ప్రతి గ్రామములో మేడే సందర్భంగా కార్మికులు కర్షకులు జెండా వందనం నిర్వహించారు. పలువురు నాయకులు మాట్లాడు తూ కార్మికులు కర్షకులు ఐక్యతకు గుర్తు ఈ మేడే దినోత్సవం, కార్మిక కర్షకుల ఐక్యత తో వారికున్న హక్కులను సాధించుకోవచ్చు పోరాటాలతోనే హక్కుల సాధన జరుగుతుంది. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కమ్యూనిస్టు పార్టీలు పనిచేస్తున్నాయి, భూస్వామ్య పార్టీలు కార్మికులను అనిసివేతకు పాల్పడుతున్నాయి, అందుకు నిరసనగా కార్మిక కర్షకులు ఐక్యతతో పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం, సీపీఐ, ఎంఎల్ న్యూడెమోక్రసీ, వివిధ కార్మిక, కర్షక సంఘ నాయకులు, కార్మికులు, కర్షకులు పాల్గొన్నారు.

# ఎవరో ఇస్తే వచ్చిన వరం కాదు

- పోరాడి సాధించు కున్న ఎనిమిది గంటల పని, విధానం
- సిపిఎం సీనియర్ నాయకులు దివ్వల వీరయ్య
- మద్దాల ప్రభాకర్ రావు





**ఎర్రుపాలెం, ప్రజా జ్యోతి** శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానం ఎవరో ఇస్తే వచ్చిన వరాలు కాదని చికాగో పట్టణంలో కార్మికులు నెత్తురు చిందించి ప్రాణ త్యాగం చేసి సాధించుకున్నారని కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల వలన కార్మికులను బానిసలుగా మార్చబోతుందని 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య సిఐటియు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రపంచ కార్మికుల లోకాని కే మార్గదర్శకంగా నిలిచిన మేడే సందర్భంగా ఎరుపాలెం మండల పరిధిలోని ములుగుమాడు గ్రామంలో గల రైస్ మిల్లు కార్మికులు సిఐటియు జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రమైన ఎరుపాలెం రింగ్ సెంటర్ నందు ఆశా కార్యకర్తలు గ్రామ పంచాయతీ కార్మికులు మధ్యాహ్న భోజన కార్మికులు, ఆటో వర్కర్స్ సిఐటియు జెండాను ఆవిష్కరించారు. మండల పరిధిలోని భీమవరం, మీనవోలు, బంజర, రామపురం,వెంకటాపురం, మామునూరు, గుంటుపల్లి గోపవరం వివిధ గ్రామాలలో సిఐటియు,పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్కరణల ముసుగులో మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల కు ఊడిగం చేసే సేవలో నాలుగు లేబర్ కోడ్ లను తెరపైకి తెచ్చారని సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు తిరగబడటం వలన నిలిపివేశారని అన్నారు. కష్టజీవులు తమ ఆవేశాన్ని పోరాటంగా మార్చుకొని కార్మిక శక్తి చరిత్రను తిరగరాసి సాధించుకున్న వారి హక్కులను కబలిస్తే సహించేది లేదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్మికుల అణచివేతకు ప్రతిఘటన సమాధానమని హక్కులు అడిగితే వచ్చే వి కాదని పోరాటాల ద్వారానే సాధించవచ్చు అని అన్నారు. కార్మికులు సాధించుకున్న హక్కులను నిలబెట్టుకోవాలంటే మౌనంగా ఉంటే సరిపోదని కార్మికులు మే డే ను స్ఫూర్తిగా తీసుకొని ఫిడికలి బిగించి ఐక్యమత్యంగా పోరాటాల ద్వారానే ఏదైనా సాధించవచ్చున ని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దూదిగం బసవయ్య గంతాల నాగేశ్వరరావు, సుధా రాణి,పసాల జార్జి టెన్షన్, కుర్ర వెంకట రామయ్య, నక్కా పుల్లారావు, లాల్,పాకిర్, హిమ్మమ్ కన్నెబోయిన శ్రీను బేతు శ్రీను తదితరులు పాల్గొన్నారు

# వెంకమ్మకు నీడ చూపించిన మధుబాబు

- గంగారం గ్రామానికి ఆదర్శప్రాయుడు మధు బాబు





**సత్తుపల్లి మే01(ప్రజా జ్యోతి)** నేటి సమాజంలో కోట్ల రూపాయలు ఉన్నా, కనికరంచని గుణం ఉంటుంది, ఎవరు ఎక్కడ పోతే నాకేంటి,నేను నా కుటుంబం తరతరాలుగా సుఖంగా,సంతోషంగా జీవించాలని తపన తప్ప, ఒకరికి సహాయం చేద్దాం, తోటి వారిని ఆదుకుందాం, అనే తపన నూటికో కోటికో ఒకరిలో మాత్రమే ఉంటుంది,అతనే గంగారం బాద్ షా , అతని పేరు అంటే తెలియని వారు ఉండరని,కచ్చితంగా ఒకే ఒక శ్రీమంతుడు గంగారం గ్రామ అభివృద్ధి ప్రదాత దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు దాసరి మధు మోహన్ రెడ్డి(మధు బాబు) గంగారం గ్రామంలో తూర్పు బజారుకు చెందిన దేశపోయిన వెంకటమ్మ నిరుపేద వృద్ధురాలు తన కుమారుడు ప్రభాకర్ రావు కి భార్య ఇటీవల చనిపోయింది. దిక్కుతోచని స్థితిలో ఇల్లు లేక ఇంటి ఆవరణలో గల బాత్ రూమ్ లో చుట్టూ పట్టాలతో నిర్మించుకొని,వచ్చే పెన్షన్ ద్వారా జీవనాధారం సాగిస్తుంది. గమనించిన మధు బాబు ఆమెకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు, స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ సహకారంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించారు. మధు బాబు, యూత్ సభ్యుల ద్వారా ఇంటి నిర్మాణం పూర్తి చేసి శుక్రవారం గృహ ప్రవేశం చేసి, సమాజంలో ఉన్న వారందరికీ సేవాగుణం అనే భావనను నిరూపించారు. ఆమెకు సొంత ఇంటి కల నెరవేర్చడంపై,స్థానికులు విరివిగా మెచ్చు కుంటున్నారు. గృహ ప్రవేశం చేయటం పట్ల ఆనందానికి అవధులు లేకుండా ఆనందాన్ని వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో మధు బాబు యూత్ సభ్యులు ఉన్నారు.

# విద్యుత్ భద్రత వారోత్సవాలు కల్లూరులో అవగాహన సదస్సు



**కల్లూరు మే 0 1: ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ వరంగల్ ఆధ్వర్యంలో మే 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న విద్యుత్ భద్రతా వారోత్సవాల్లో భాగంగా గురువారం కల్లూరు విద్యుత్ సెక్షన్ కార్యాలయంలో భద్రతా అవగాహన సదస్సు జరిగింది. పెనుబల్లి విద్యుత్ సబ్ డివిజన్ సహాయ డివిజన్ ఇంజనీర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బందికి కీలక సూచనలు చేశారు. ఉపకేంద్రాల్లో, క్షేత్రస్థాయిలో పనిచేసేటప్పుడు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై వివరించారు. ప్రమాదాలు సంభవించినప్పుడు తక్షణమే తీసుకోవాల్సిన చర్యలు, ప్రథమ చికిత్స విధానాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. అదే విధంగా విద్యుత్ వినియోగంలో వినియోగదారులు పాటించాల్సిన భద్రతా నియమాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. విద్యుత్ పొదుపు, సురక్షిత వాడకంపై ఇంటింటికీ సమాచారం అందించాలని ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాల నివారణే లక్ష్యంగా వారోత్సవాలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ తో పాటు లైన్ మెన్ లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

- మేడే వేడుకలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి



**మధిర ప్రజాజ్యోతి** అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక టీఎస్ యుటిఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రాంతీయ కార్యాలయం మధిర నందు సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండారు నాగ రాజు ఈ వీరయ్య ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఎ.వినోద రావు లు మాట్లాడుతూ 1889పారిస్ కమ్యూన్ నిర్ణయాన్ని అనుసరించి ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం మే ఒకటో తేదీన కార్మిక దినోత్సవంగా ఊరు వాడల ఘనంగా నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేసారు. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల హక్కుల రక్షణకై టీఎస్ యుటిఎఫ్ నిబద్ధత తో పని చేస్తుందని అన్నారు. ఈ వేడుకల్లో ముందుగా సంఘ సీనియర్ సభ్యులు జి రామచంద్రరావు సంఘ ఉద్యమ పతాకాన్ని ఎగురవేశారు అనంతరం వారు మాట్లాడుతూ చికాగో హే మార్కెట్ స్క్వేర్ లో జరిగిన పోలీస్ కాల్పుల్లో అమరులైన కార్మికులను స్మరిస్తూ వారి త్యాగాల ఫలితమే ప్రపంచ వ్యాప్తంగా నేడు 8 గంటల పని, ఉద్యోగ భద్రత, కనీస వేతనం, సమ్మె హక్కు తదితరాలు సాధించామన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తూ నేడు కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాల స్థానంలో తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు వల్ల జరుగుతున్న నష్టాన్ని ఈ సందర్భంగా వివరించారు. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా భవిష్యత్తులో జరగబోయే పోరాటాల్లో ఉపాధ్యాయులు విరివిగా పాల్గొనాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల నాయకులు బి చెన్నయ్య, మల్ల రాజు, జి విజయలక్ష్మి, బొబ్బిళ్ళపాటి రమేష్, పఠాన్ బాజిఖాన్, షేక్ లాల్ అహ్మద్, లంక నాగేశ్వరరావు, కె ఆదాము, డి భీమ శంకర రావు, డి భాస్కర రావు మరియు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ టి.సి.యస్. కు ఎంపికైన యస్.బి.ఐ.టి. విద్యార్థి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రముఖ అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ దిగ్గజ సంస్థ టి.సి.యస్. కు తమ కళాశాలకు చెందిన విద్యార్థి చిల్లపల్లి శివ రామ్ ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ క్వాలిఫైయర్ టెస్ట్ (ఎన్.క్యూ.టి.) ద్వారా ప్రవేశ పరీక్షలో పాల్గొని డిజిటల్ కేటగిరిలో ఉద్యోగానికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి శివరామ్‌ను అభినందించారు.టాటా కన్సల్టెన్సి సర్వీసెస్ (టి.సి.ఎస్.) లో సిస్టమ్స్ ఇంజనీర్ గ్రేడ్ సి–1కు తమ విద్యార్థి శివరామ్ ఎంపికవ్వడం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి హర్షం వ్యక్తం చేసారు. శిక్షణ కాలం అనంతరం శివరామ్‌కు 7.09 లక్షల వార్షిక ఆధాయం అందుకోనున్నట్లు కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా అలుముకున్న ఆర్థిక సంక్షోభం, ఉద్యోగుల లేఆఫ్‌ల తరుణంలో తమ విద్యార్థి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సాధించటం గర్వించదగ్గ విషయమని కళాశాల ప్రిన్సిపాల్ డా జి. రాజ్‌కుమార్ తెలిపారు. పట్టుదలతో ప్రయత్నిస్తే ఏదైనా సాధ్యమేనని తమ విద్యార్థి శివరామ్ నిరూపించినట్లు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. డా యన్. సవిత, కోఆర్డినేటర్ డా జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## లింగాలలో నాలుగు రోజులుగా రోడ్డు పైనే ధాన్యం రాశులు

- లారీలు రాక రైతుల ఎదురుచూపులు వర్ష భయం



**ఖమ్మం, మే 01 : ప్రజా జ్యోతి** కల్లూరు మండలం లింగాల గ్రామంలో రైతుల ఆవేదన తారాస్థాయికి చేరింది. చెన్నూరు సొసైటీ, డీసీఎంఎస్ ద్వారా కొనుగోలు చేసిన ధాన్యానికి కాటాలు వేసి నాలుగు రోజులు గడుస్తున్నా లారీలు రాక రోడ్లపైనే పడిగాపులు కాస్తోంది. సుమారు 10 నుంచి 15 లారీల ధాన్యం రోడ్డుపై ఉండగా, గ్రామంలో మొత్తం 70 లారీల మేర ధాన్యం నిల్వ ఉంది. మిల్లర్లు ఎవరూ ముందుకు రాకపోవడం, అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు అయోమయంలో పడ్డారు. వాతావరణం అనుకూలించకపోవడం, వర్షాకాలం సమీపిస్తుండటంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంట తడిసి పాడైపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యం తీసుకెళ్లమని ఎవరికి చెప్పాలో తెలియని పరిస్థితి. అధికారులు వెంటనే స్పందించి లారీలు పంపి ధాన్యం తరలించాలి. లేదంటే నష్టపోవడం ఖాయం అని రైతులు వాపోయారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకుని ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అంగరంగ వైభవంగా ప్రతిష్ట మహోత్సవం



**నేలకొండపల్లి, మే 1 ప్రజా జ్యోతి:**మండలం లోని ఆచార్లగూడెం శ్రీ సీతారాముల విగ్రహా మరియు ధ్వజస్థంభం ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం గత ఐదు రోజులుగా వేద మంత్రోచరణ నడుమ ఘనంగా నిర్వహించారు. ప్రతిష్ట కార్యక్రమం ను తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. గ్రామంలో కుటుంబ సభ్యులు. బంధువులు, స్నేహితులతో ఊరంతా సందడి నెలకొంది. భక్తుల ఆటా, పాటలతో ప్రతిష్ట మహోత్సవం వేడుకగా జరిగింది. పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి' పాల్గొని పూజలు నిర్వహించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, జిల్లా "కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రేగూరి వాసవి, సర్పంచ్ కొలికపొంగు ఉప్పలమ్మ, మాజీ సర్పంచ్ నిర్మలారెడ్డి, మాగం సైదులు, అమరబోయిన బిక్షం, బస్విరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో సరుకులు పంపిణీ



**చింతకాని మే01 ప్రజా జ్యోతి ప్రతినిధి :**మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లో మే నెల మొత్తం. వేసవి సెలవులు దృష్ట్యా గర్భిణీ, బాలింతలకు ప్రీస్కూల్ పిల్లలకు 6–3 పిల్లలకి టి హెచ్ ఆర్ పంపిణీ చేసారు. అనంతరం ఏఎల్ఎంసి కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి కమిటీ సభ్యులకి సరుకులు పంపిణీ చేసే క్వాంటిటీ గురించి వివరించారు. ఎండాకాలంలో తీసుకునే జాగ్రత్తలు గురించి తల్లులకు వివరించారు.మరియు పిల్లలను బరువులు తీసి తల్లిదండ్రులకు పోషణ స్థాయి గురించి వివరించారు.గర్భిణీ బాలింతలకి ప్రీస్కూల్ పిల్లలకి సరుకులు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో చింతకాని గ్రామ సర్పంచ్ కిలారు మనోహర్ బాబు, వార్డు సభ్యులు కిలారు బాబురావు,వేముల కొండలరావు (ఆకాష్ ),అంగన్వాడి టీచర్లు,ఆయాలు, తల్లిదండ్రులు,పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా మేడే వేడుకలు

- సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- మేడే విశిష్టత గురించి మాట్లాడిన నాయకులు





**బోనకల్, మే 01(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం మేడే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయ నుండి బిల్డింగ్ రంగం, ఆశ, అంగన్వాడి, ఆటో రంగం, వివిధ కా ర్మిక సంఘాల నాయకులు 300 మందితో భారీగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఐటియు కార్యాలయం వద్ద సిఐటియు జెండాను జిల్లా నాయకులు బోయినపల్లి వీరబాబు ఆవిష్కరించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జెండాను ఆ సంఘం మండల అధ్యక్షులు షేక్ ఖాదర్ బాబా(బుజ్జి మేస్త్రి) ఆవిష్కరించారు. అనంతరం బోనకల్ జగ్గయ్యపేట ఆటో స్టాండ్ లోని సిఐటియు జెండాను బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ ఆవిష్కరించారు. రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సిఐటియు జెండాను రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వర రావు ఆవిష్కరించారు. ఆ తర్వాత బోనకల్ రైల్వే స్టేషన్ దగ్గర హోటల్ కొండలరావు ఇంటివద్ద ఉన్న జెండాను సిపిఎం శాఖ కార్యదర్శి మచ్చ గురవయ్య ఎగరవేశారు. ఆ తర్వాత సిపి ఎం పార్టీ కార్యాలయం నందు ఉన్న జెండాను సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిలాడి సురేష్ ఆవిష్కరించారు. అనంతరం ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ... కార్మికులు ఐక్యంగా ఉన్నప్పుడే పోరాటాలతో తమ సమస్యలను పరిష్కరించుకోగలుగుతారని, కార్మికుల రక్తం తో, కార్మికుల పోరాటంతో సాధించిన విజయం మేడే పండుగని తెలియజేశారు. పార్టీలకతీతంగా సీఐటీయూ పనిచేస్తుందని తెలియజేశారు. తెలియజేశారు. మండల మాజీ భవన నిర్మాణ కార్మిక నాయకులు బానోత్ కొండ మాట్లాడుతూఈ మేడే కార్యక్రమం సిఐటియు మండల నాయకుల ఐక్యతతో నేడు మేడే కార్యక్రమం ఇంత ఘనంగా జరుపుకోవడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో బోనకల్ గ్రామపంచాయతీ పాలకవర్గం తరపున పార్టీలకతీతంగా ఎలాంటి సమస్య ఉన్న కార్మికుల కోసం సాయి శక్తుల కృషి చేస్తానని అన్నారు.సిపిఎం మండల కార్యదర్శి కిలారి సురేష్ మాట్లాడుతూ,శ్రామిక, కర్షక, కార్మికుల రెక్కల కష్టంతోనే మేడే జెండా ఆవిర్భవించిందని అన్నారు. పని ఒత్తిడి నుంచి పనిభారాన్ని తగ్గించడంలో పుట్టిన జెండా కార్మికుల ఎర్ర జెండా అని, కార్మికులు ఎప్పుడైతే ఒత్తిడితో గురవుతారో ఆ కార్మికుల కోసం పోరాడే జెండా ఎర్రజెండా అని, పని దినాల కోసం పోరాడి సాధించుకున్నదే ఈ ఎర్రజెండా అని సందర్భంగా తెలియజేశారు. కార్మికులందరూ ఐ క్యంగా ఉంటే మన సమస్యను మనమే పరిష్కరించుకోగలుగుతామని అన్నారు. వారితోపాటు సిపిఎం సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు బోయినపల్లి వీరబాబు, సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాసరావు లు కార్మికుల సమస్యల నిర్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీలు, భవన నిర్మాణ కార్మికులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రమదోపిడీ లేని సమాజం కోసం పోరాడాలి

- సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సీతారాములు



**నేలకొండపల్లి, 1 ఒకటి ప్రజా జ్యోతి:**అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని భైరవునిపల్లి గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం మేడే వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలో సిపిఐ జెండాను ఆవిష్కరించి, కార్మిక అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జరిగిన సభలో జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు మాట్లాడారు ....శ్రమదోపిడీ లేని సమాజం కోసం ప్రతి కార్మికుడు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. చికాగో వీధుల నుండి మొదలైన కార్మిక ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాల్సిన బాధ్యత నేడు అందరిపై ఉందన్నారు. ఎనిమిది గంటల పని దినం కోసం ఎందరో ప్రాణత్యాగం చేసి సాధించుకున్న హక్కులను, నేటి ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం నిర్వీర్యం చేస్తున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు.కార్మిక చట్టాల్లో తీసుకొస్తున్న మార్పులు శ్రామిక వర్గానికి గొడ్డలి పెట్టు వంటివని, అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు మరియు సామాజిక భద్రత కల్పించడంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీతారాములు మండిపడ్డారు. ఇప్పటికైనా కార్మికులు ఐక్యంగా ఉండి, హక్కుల రక్షణ కోసం ఉద్యమించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు,ఉప సర్పంచ్ ఆలేటీ ఉమామహేష్, సహాయ కార్యదర్శి లు భద్రాజీ వేంకటేశ్వరరావు, బాలేబోయిన వేంకటేశ్వర్లు సిపిఐ గ్రామ నాయకులు, వివిధ వృత్తులకు చెందిన కార్మికులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని 141వ మేడే వేడుకలను విజయవంతం చేశారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**బోనకల్, మే 01(ప్రజా జ్యోతి):** మండలం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం బోనకల్ మండల కేంద్రంలోని ఖమ్మం బస్ స్టాప్ ఆవరణలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఆ సంఘం అధ్యక్షులు చేడే వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా చేడే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమం పెద్దల జ్ఞాపకార్థం వారి పిల్లలు రోజుకి ఒక కుటుంబం చొప్పున ఈ మే నెల 31 రోజు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు బోనకల్లోని ఖమ్మం బస్ స్టాప్ ఆవరణలో 11 గంటలకు మజ్జిగ పంపిణీ చేస్తారని. శుక్రవారం మొదటి రోజు మజ్జిగ దాతలు తెల్లాకుల యాదయ్య, వెంకట నర్సమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు తెల్లాకుల శ్రీనివాస రావు, రజిని దంపతులు చెడే మల్లయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు చెడేసాయిబాబు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు గుర్రం పూర్ణచంద్రరావు, వెచ్చ సీతారామయ్య, ఇమ్మడిశెట్టి రాము, రంగా జనార్ధన్, కలవల లక్ష్మీనారాయణ, మిరియాల రవి, కటకం రవి, కొణతాలపల్లి నాగేశ్వరరావు, కటకం శ్రీనివాసరావు, బచ్చు వెంకటేశ్వరరావు, గల్లా ఉదయ్ కుమార్, పోపూరి శేషబాబు, పోపూరి సూరజ్, గుర్రం శ్రీనివాస రావు, రంగా అనురాధ, పల్లపోతుల రేవతి, సుగ్గల శ్రావణి, కొణతాలపల్లి కిట్టు, వేమ లలిత, బచ్చు సరిత, బోనకల్ మాజీ జడ్పిటిసి, ఇప్పటి గ్రామ ఉపసర్పంచ్ బానోతు కొండ, సిపిఎం నాయకులు ఉప్పర శ్రీను, షేక్ షీలార్, గద్దె రామారావు, కొంగర భూషయ్య,ఏసుపోగు బాబు, ఎరగాని నాగరాజు, జోనబోయిన గురవయ్య, గంగుల శివ,టిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండపనేని సుధాకర్ రావు, తేళ్లూరి రమేష్, చిట్టోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు: జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

- మొక్కజొన్న కొనుగోలు వేగవంతం చేయాలి
- మద్దతు ధరతో 2–3 రోజుల్లో కొనుగోలు పూర్తి
- మద్దులపల్లి, నాగులవంచ, మధిర మార్కెట్ యార్డులలో కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**చింతకాని మే01 ప్రజాజ్యోతి ప్రతినిధి షేక్ సైదులు :** మొక్కజొన్న కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ రైతులకు భరోసా కల్పించారు.★జిల్లా కలెక్టర దివాకర టీఎస్ పాలేరు నియోజక వర్గం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మధిర నియోజకవర్గంలోని చింతకాని మండల పరిధిలోని నాగులవంచ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని, అలాగే మధిర వ్యవసాయ మార్కెట్ యార్డు లోని కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల వరకు మొక్కజొన్న రావడం జరుగుతుందని తెలిపారు.అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో ప్రైవేట్ మార్కెట్ లో ధరలు పడిపోవడంతో రైతులు పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలకు వస్తున్నారని, దీంతో ఒక్కసారిగా కొనుగోలు కేంద్రాలపై ఒత్తిడి పెరిగిందన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు తక్షణం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రవాణా, హమాలీ సంబం ధిత సమస్యలు ఎలాంటి పరిస్థితుల్లోనూ తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు.మార్కెట్ యార్డుల్లోకి వచ్చే నాణ్యమైన మొక్కజొన్నను మద్దతు ధరతో 2–3 రోజుల్లో కొనుగోలు పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు వాతావరణంలో మార్పుల కారణంగా అకాల వర్షపాతం వలన మొక్కజొన్న ఆలస్యం చేయకుండా ఎప్పటికప్పుడు తూకం చేసి సురక్షితంగా నిల్వ చేయాలని తెలిపారు. పంట దిగుబడి అధికంగా ఉన్న ఈ సమయంలో రైతులకు అన్ని విధాలుగా అధికారులు సహకరించాలని కలెక్టర్ సూచించారు.మొక్కజొన్న నిల్వపై అన్ని మార్కెట్ యార్డుల్లో సమాంతరంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు కొనుగొలు ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. అకాల వర్షాలకు ముందస్తు చర్యల్లో భాగంగా గన్నీబ్యాగులు, టార్పాలిన్ కవర్ లు అందుబాటులో ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి అలీమ్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ సెక్రటరీ పీ.వీరాంజనేయులు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, ఎదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పి.అనిత, మధిర మార్కెట్ కమిటి చైర్మెన్ బండారు నరసింహారావు, ఆర్డీఓ శ్రీనివాస్, మధిర తహసీల్దారు రాంబాబు, ఖమ్మం రూరల్ తహసిల్దార్ వినయేందర్ రెడ్డి,చింతకాని తహసీల్దారు పి.బాబ్జీ ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రాత్మక చైతన్య దినం మేడే

- సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు



**బోనకల్, మే 01(ప్రజా జ్యోతి ):** చారిత్రాత్మక చైతన్య దినమే మేడే అని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండలంలోని రాయన్నపేట తూము ప్రకాశరావు భవన్, అంబేద్కర్ సెంటర్ లలో 141వ మేడే కార్మిక దినోత్సవాన్ని సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సమితి తూము రోషన్ కుమార్ తో కలిసి ఆయన పాల్గొని ప్రసగించారు. 19వ శతాబ్దంలో పరిశ్రమలలో పనిచేసేందుకు అసం ఖ్యాకంగా కార్మికులు అవసరం ఏర్పడిందని, పెట్టుబడిదారులకు శ్రామి కులతో బానిసల్లాగా పనిచేయించి అధిక లాభాలు పొందేవారని అన్నారు. కనీసం వసతులు, తిండి, బట్ట, నివాసం వంటివి కల్పించ కుండా కనీసం రోజుకు 16 నుంచి 20 గంటలు పనిచేయించేవారని తెలిపారు. పని స్థలంలో సరైన గాలి, వెలుతురు ఉండేవి కావని, దాంతో కొందరు కార్మికులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయేవారని అన్నారు. ఈ పరిస్థితికి భిన్నంగా శ్రమ దోపిడి నుంచి బయటపడేం దుకు కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధిం చుకున్న రోజు మేడే అని అన్నారు. చికాగో నగరాన ఎనిమిది గంటల పనివిధానం కోసం ఎర్రజెండా కోట్లాడేదని, దీనిని కార్మికులు ప్రజలు మరిచిపోకూడదని ఆయన అన్నారు. కేంద్రం ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని, అటువంటి ప్రభుత్వాలు కూలిపోక తప్పదని హెచ్చరించారు. బానిసలను విముక్తి చేయడమే ఎర్రజెండా కర్త వ్యమన్నారు. కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ ఎనిమిది గంటల పని దినం అమలులోకి రావడం జరుపుకునే పండగే కార్మికుల దినోత్స వమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ శాఖ కార్యదర్శి ఏలూరి పూర్ణచంద్రరావు, మండల కార్య వర్గ సభ్యులు బొమ్మినేని కొండలరావు, బొమ్మినేని నాగేశ్వర రావు, తూము కోటయ్య, మహిళా నాయకురాలు మరిదు ఈశ్వరమ్మ, సొసైటీ డైరెక్టర్ మరీదు వెంకటేశ్వర్లు, ఏదుల్ల సత్యం, తోటపల్లి సునీత పాల్గొన్నారు.

## స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలి... ఎమ్మెల్యే రాగమయి

- గుడి ప్రతిష్ట లో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా





**సత్తుపల్లి మే01(ప్రజా జ్యోతి )** శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, స్వామివారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి గుడి ప్రతిష్ట మహోత్సవము శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్తుపల్లి శాసన సభ్యురాలు హాజరైనారు. ఆలయ కమిటీ సభ్యులు ఆమెను సాదరంగా ఆహ్వానించి,ప్రత్యేక పూజలు ఏర్పాటుచేసినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తూరులో రోజురోజుకి ఆలయాలతో అభివృద్ధి చెందటం గ్రామస్తులు చేసుకున్న పుణ్యమని, స్వామి వారి ఆశీస్సులు అందరిపై మెండుగా ఉండి,అందరిని క్షేమంగా చూడాలని, అభివృద్ధిలో కూడా ముందుండాలని మనస్ఫూర్తిగా స్వామివారిని వేడుకొన్నారు. అదేవిధంగా పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో గల కర్నాటి శ్రీను ఇటీవల నిర్మించిన నూతన గృహాన్ని ఆమె ప్రారంభించారు. 14 వ వార్డు గాంధీ నగర్ రోడ్ నెంబర్ 6 లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటిని ఇనుప నూరి ఉషారాణి,లక్ష్మణ్ నిర్మాణం పూర్తి కాగా , 19 వ వార్డు వీధిలో గల ఎండి యాసిన్ పాషా ఇంటిని కూడా ఆమె ప్రారంభించారు. నిరుపేదల అభివృద్ధి చెందేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కొత్తూరు సర్పంచ్, ఉప సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు,చల్లగుళ్ల నరసింహారావు కౌన్సిలర్లు తోట సుజలా రాణి,కర్నాటి విజయలక్ష్మి ,వీరివాడ అపర్ణ,షేక్ హసీనా,హకీం, మట్టా ప్రసాద్,జగన్నాథ శ్రీను,మందపాటి ప్రభాకర్ రెడ్డి,దూదిపాల రాంబాబు, పట్టణ,మండల,కాంగ్రెస్ నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారు బీసి సంక్షేమం,అభివృద్ధి గా మాజీ ఎంపీ వీ హెచ్ నియామకంపై అభినందనలు

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా బీసీ సంక్షేమం,అభివృద్ధి గా మాజీ ఎంపీ వీ హెచ్ నియామకం పట్ల హర్షం వెలిబుచ్చిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అదే వారిని నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, టి పి సి సి అద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు సహచర మంత్రివర్గ సభ్యులకు ధన్యవాదాలుతెలిపారు అదేవిధంగా వీ హెచ్ హనుమంతరావు కు అభినందనలు తెలిపారు, మే డే ను పురస్కరించుకొని కార్మిక సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.

## వేంసూరు లో సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

**వేంసూరు మే 1 ప్రజాజ్యోతి** వేంసూరు లో మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో మేడే వేడుకలు శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలో జెండాను సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు షేక్.రంజాన్ బీ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రంజాన్ బీ మాట్లాడుతూ,చికాగో నగర అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను విస్తృత పరచాల్సిన అవసరం ఉందని,కేంద్రంలో నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక,రైతు వ్యతిరేక,ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని,ఆమె పిలుపునిచ్చారు.ప్రజా సమస్యలపై భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాడుతుందని,ఆనాడు 139 సంవత్సరాల క్రితం చికాగో నగరంలో జరిగిన ఎనిమిది గంటల పని దినం కోసం నేడు పాలకులు పనిగంటలు పెంచేందుకు ప్రయత్నం చేస్తున్నారని,ఈ ప్రయత్నాన్ని అడ్డుకుని పోరాడుకపోతే రాబోయే కాలంలో కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని,కార్మిక వర్గం చైతన్యమై పోరాటాలకు సిద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వేంసూరు మండల నాయకులు షేక్.లాల్ మహమ్మద్, ఎస్కే.హమీద్, ఆయిష, శ్రీను, నాగరాజు, వెంకటమ్మ, అంజమ్మ, సత్యవతి ,ఇట్ట వెంకటేష్, మీరావలి, సలీమ, ఆధంబీ, అమీన్, అమాన్ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

